క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్‌టౌన్: కాంటాక్ట్ కమ్ కౌన్సెలింగ్ తరగతులు బోధించేందుకు అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంగీత, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ జగ్‌రామ్ ఓ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారి ఆదిలాబాద్ ప్రాంతీయ అధ్యయన కేంద్రంలో తరగతులు బోధించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అక్టోబర్ 10లోగా www. braou. ac. in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. బోధన అనుభవం, పీహెచ్‌డీ, నెట్, సెట్, పీజీ సబ్జెక్టుల్లో 55 శాతం మార్కులు కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్, ఎకనామిక్స్, గణితం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, పొలిటికల్ సైన్స్ తదితర పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు.

అసోసియేట్ ప్రొఫెసర్‌కు సన్మానం



తిప్పస్వామిని సన్మానిస్తున్న రిమ్స్ డైరెక్టర్

ఆదిలాబాద్‌టౌన్: రిమ్స్‌లో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ తిప్పస్వామికి ఇటీవల అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి లభించింది. మంగళవారం రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తన చాంబర్‌లో ఆయన్ను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా రిమ్స్ డైరెక్టర్ మాట్లాడుతూ రోగులకు మరింత నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. ఈయనతో పాటు ఈఎన్టీ వైద్యులు డాక్టర్ సత్యనారాయణ, గైనకాలజిస్ట్ కౌస్తుబాలు పదోన్నతులు పొందారు. కార్యక్రమంలో అశ్విన్, హరికేతన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



కండువా కప్పుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ: బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చెట్పల్లి వెంకటేశ్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అయనతోపాటు కిసాన్‌మోర్చా మండల కార్యదర్శి ఉయిక గంగాధర్, మండల ఉపాధ్యక్షుడు గస్కంటి సంజీవ్, బీజేపీ నాయకులు చెట్పల్లి సంతోష్, రవి గులాబీ గూటికి చేరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, దేవేందర్‌రెడ్డి, నాయకులు సాబ్లే సంతోష్, రాథోడ్ రాజశేఖర్, రాథోడ్ సురేందర్, గులాబ్, లక్ష్మణ్, గణేశ్ నాయక్, మాజీ సర్పంచ్ మురళీ, గోపి, వెంకటరమణ, చవాన్ రాంకుమార్ పాల్గొన్నారు.

యూనిఫాం అందించాలి

కైలాస్‌నగర్: దసరా పండుగ పురస్కరించుకుని మున్సిపల్ కార్మికులకు యూనిఫాం అందించాలని మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చిరంజీవి కోరారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రతిఏటా కుట్టు కూలితో సహా మహిళలకు రెండు చీరలు, బ్లౌజ్‌లు, పురుషులకు రెండు కాకిడ్రెస్‌లను అందించాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్మికులకు ప్రతీనెల 5లోపు జీతాలు చెల్లించాలని, కొబ్బరినూనె, బెల్లం, చెప్పులు గంషూస్ అందించాలని కోరారు. యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నారాయణరెడ్డి, కార్యవర్గ సభ్యులు సురేష్, నాగరాజు, ఉషన్న, శాంతాబాయి, ఆనంద్, తదితరులు ఉన్నారు.

7న వాహనాల విడి భాగాలకు వేలం

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలోని పోలీసు వాహనాలకు సంబంధించిన విడిభాగాలకు అక్టోబర్ 7న వేలం నిర్వహించనున్నట్లు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మురళీ ప్రకటనలో తెలిపారు. ఆన్‌సర్వీస్ అబుల్ స్పేర్ పార్ట్స్ (విడిభాగాలు) ఒక లాట్, బ్యాటరీలు, టైర్లు, వాడిన ఇంజన్ ఆయిల్స్‌కు పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు సెల్: 8712659962 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

పరామర్శ

నేరడిగొండ: మండలంలోని వాంకిడి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు అనిల్ యాదవ్ తండ్రి అనారోగ్యంతో నిర్మల్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంగళవారం ఆస్పత్రికి చేరుకుని పరామర్శించారు. ఆయన వెంట సవాయిరాం తదితరులు ఉన్నారు.

బాబోయ్ కుక్కలు..

- గ్రామాల్లో స్వైరవిహారం
- వీధుల్లో గుంపులుగా సంచారం
- రోడ్లపై వెళ్లే ప్రజలపై దాడి
- నియంత్రణ చర్యలు చేపట్టాలని వేడుకోలు



తలమడుగు మండలంలో రోడ్లపై పదుల సంఖ్యలో కుక్కలు

తలమడుగు: మండలంలోని గ్రామాల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీధుల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. రోడ్లపై వెళ్లేవారు, బాటసారులు, వాహనదారులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. గొర్రెలమంద, గేదెలపై దాడిలో తీవ్రంగా గాయపడుతున్నాయి. కుచులాపూర్ గ్రామంలో అర్ధరాత్రి కుక్కలు పశువుల పాకలో గుంపులుగా చేరి దాడి చేయడంతో మూడు గొర్రెలు, మేక పిల్లలు మృతి చెందాయి. ఆదిలాబాద్ నుంచి మహారాష్ట్రకు బైక్‌పై మడ్వికి చెందిన శంకర్ వెళ్తుండగా సుంకిడి సమీపంలో కుక్కలు వెంబడించగా తప్పించుకుని వెళ్లిపోయాడు. తాంసి మండలం అస్నాపూర్ గ్రామానికి చెందిన మహిళను దాడి చేసి చంపివేశాయి. రాత్రివేళ బయటకు రావాలంటే పిల్లలు వృద్ధులు, వణుకుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందని గ్రామాలు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అన్ని పంచాయతీల ఆధ్వర్యంలో కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకునేవారు. గత కొన్నేళ్లుగా వీటి నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వీటి సంఖ్య పెరిగిపోయింది. కుక్కలను హతమార్చడం నేరమని జంతుప్రేమికులు చెప్పడంతో నియంత్రణ చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కుక్కల బెడద నివారించేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పట్టించుకోవాలి



గ్రామంలో కుక్కల సంఖ్య అధికంగా ఉంది. రోడ్లపై వెళ్లే వారిపై దాడి చేస్తున్నాయి. పశువుల పాకలో చొరబడి మేకలను గొర్రెలపై దాడిలో చనిపోతున్నాయి. అధికారులు పట్టించుకుని వీటి బెడద నివారించేలా చర్యలు తీసుకోవాలి.
– ప్రేమేందర్, తలమడుగు

చర్యలు తీసుకోవాలి



రోజురోజుకు కుక్కల బెడద ఎక్కువ అవుతోంది. పగలు రాత్రి రోడ్లపై గుంపులుగా సంచరిస్తున్నాయి. రాకపోకలు సాగించేవారిపై దాడి చేస్తున్నాయి. బయటకు రావాలంటే భయంగా ఉంది. కుక్కల బెడద నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలి. – నారాయణరెడ్డి, స్థానికుడు

ఇంటర్ విద్యకు దూరం..

- నూతన మండలంలో ఏర్పాటు కాని జూనియర్ కళాశాల
- బస్సు సౌకర్యం లేక ఇక్కట్లు
- కిలోమీటర్ల మేర కాలినడకే..
- మధ్యలోనే చదువు మానేస్తున్న ఆదివాసీ విద్యార్థులు



సాత్నాల: మండలంలోని మాంగూర్ల, సుందరగిరి, పార్డి(కే), పార్డీ (బి), గరకగూడా, ఖరా, దుబ్బగూడా, రాంపూర్(టీ), జున్నపాని, జంబుల్‌దారి గ్రామాల్లోని ఆదివాసీ విద్యార్థులు ఇంటర్ విద్యకు దూరమవుతున్నారు. మండలంలోని పలు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో జిల్లా కేంద్రం వరకు వెళ్లాలంటే ఇక్కట్లు పడుతున్నారు. బస్సులు లేకపోవడంతో రోజు కిలోమీటర్ల మేర నడవాల్సి వస్తోంది. దీంతో చాలామంది మధ్యలో చదువులు మానేస్తున్నారు. ఉన్నత విద్య కోసం పట్నానికి వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక బాలికలు ఇంటికే పరిమితమయ్యారు.

ఇంటర్ కళాశాల ఏర్పాటు చేయాలి

గతంలో జైనథ్ మండలంలో ఉండే సాత్నాల దూరభారం కావడంతో పాలన సౌలభ్యం కోసం నూతన మండలాన్ని ఏర్పాటు చేశారు. విద్యావంతమైన సమాజ నిర్మాణం కోసం ఇంటర్ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందిగా ఉంది



కళాశాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేక ఇబ్బందిగా ఉంది. సమయానికి చేరుకోక తిరిగి ఇంటికి వస్తున్నాం. ప్రైవేట్ వాహనంలో వెళ్లే తల్లిదండ్రులకు ఆర్థికభారం అవుతోంది. అధికారులు సాత్నాలలో ఇంటర్ కళాశాల ఏర్పాటు చేయాలి.
– వంశీ, ఇంటర్ సీనియర్ విద్యార్థి, మెడిగూడ

ఇంటర్ కళాశాల ఏర్పాటు చేయాలి



వేరే చోట్ల చదువుకునేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ఇబ్బంది అవుతుంది. తోటి మిత్రులు చాలా మంది మధ్యలో చదువు ఆపేశారు. సాత్నాలలో ఇంటర్ కళాశాల ఏర్పాటు చేస్తే అందరికి ఉపయోగకరంగా ఉంటుంది.
– తొంగాలి అంజి, విద్యార్థి, మెడిగూడ

ప్రభుత్వాస్పత్రి ఎదుట ఆమరణ దీక్ష



దీక్ష చేస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు భిక్షపతి రాథోడ్

నార్నూర్: మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వాస్పత్రి ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు భిక్షపతి రాథోడ్ మంగళవారం ఆమరణ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి ప్రారంభించి మూడేళ్లవుతున్నా సదుపాయాలు లేవన్నారు. వైద్యులు, సిబ్బంది కొరతతో ఇక్కడకు వచ్చేవారు ఉట్నూర్ ఆస్పత్రి, ఆదిలాబాద్ రిమ్స్‌కు వెళ్తున్నారని తెలిపారు. ఆస్పత్రిలో పూర్తిస్థాయి సమస్యలు పరిష్కారంతోపాటు వైద్యులు, సిబ్బందిని నియమించే వరకు ఈ దీక్ష కొనసాగిస్తానని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ ప్రభాకర్, ఎస్సై అఖిల్, సిబ్బంది అక్కడికి చేరుకుని ఆయనకు నచ్చజెప్పారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని చెప్పినా వినలేదు. పోలీసుల బలవంతంగా దీక్ష భగ్నం చేసి నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అంతకుముందు దీక్ష శిబిరాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం సందర్శించి మద్దతు తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రకాశ్, నాయకులు దేవదాస్, రాజు, శ్రీకాంత్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ

నార్నూర్: ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే ప్రజలు, రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేలా చూడాలని సూపరింటెండెంట్ ఉపేందర్ జాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రోగులకు వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వైద్యులు జితేందర్‌రెడ్డి, హెచ్ఈ తులసిదాస్ రాథోడ్ తదితరులు ఉన్నారు.

బతుకమ్మ వేడుకలు

ఆదిలాబాద్‌టౌన్/ఉట్నూర్‌రూరల్: ఆదిలాబాద్‌లోని మహాలక్ష్మివాడ అంగన్‌వాడీ కేంద్రం, ఉట్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి చిన్నారులు, విద్యార్థినులు, అధ్యాపకులు ఆడిపాడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాడారు. అంగన్‌వాడీ కేంద్రం 4, 5 సెంటర్ల ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ కాలనీలో శోభాయాత్ర నిర్వహించారు.

ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు రేపు ఇంటర్వ్యూ

ఆదిలాబాద్‌టౌన్: జిల్లాలోని 15 ప్రీప్రైమరీ పాఠశాలల్లో ఇన్‌స్ట్రక్టర్లుగా పనిచేసేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 25న ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు డీఈవో ఖుష్బూ గుప్తా ప్రకటనలో తెలిపారు. ఇన్‌స్ట్రక్టర్లతో పాటు ఆయాలను పది నెలల పాటు తాత్కాలిక ప్రాతిపదికన నియమిస్తున్నట్లు తెలిపారు. 1:2 మేరకు ఎంపికైన అభ్యర్థులకు కలెక్టర్ సమావేశ మందిరంలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కౌటాలకు నీటి తిప్పలు..



నార్నూర్: గాదిగూడ మండలం కౌటాల గ్రామంలో మొత్తం 13 ఆదివాసీ గిరిజన కుటుంబాలు గత 50 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు. గ్రామానికి వెళ్లడానికి రోడ్డు సౌకర్యం లేదు. వర్షాకాలంలో వారి బాధలు వర్ణణాతీతం. గ్రామస్తులు ఏ కాలమైన నీటి కోసం ఇక్కట్లు పడుతున్నారు. బిందెడు నీటి కోసం కిలోమీటర్ నడిచి వెళ్లాల్సిన పరిస్థితి. భారీ వర్షంలో సైతం వెళ్లాల్సి వస్తోందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు నిధులు లేవని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నీటి ట్యాంకు ఏర్పాటు చేయాలని వారి దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోయిందని, మిషన్ భగీరథ నీళ్లు గ్రామానికి అసలే రావని గ్రామపటేల్ కుడ్మెత అమృతరావు, కుడ్మెత గంగారాం, ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి కుమ్ర భీంరావు ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తే నిధులు లేవు. నేను ఏం చేయాలని అని సమాధానం చెబుతున్నారని గ్రామస్తులు అంటున్నారు.

దళితులకు రాజ్యాంగ హక్కులు కల్పించాలి



రౌండ్ టేబుల్ సమావేశంలో జేఏసీ నాయకులు

ఉట్నూర్‌రూరల్: ఏజెన్సీ ప్రాంతంలోని దళితులకు భారత రాజ్యాంగ హక్కులు కల్పించాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని హెచ్‌కేజీఎస్ ఫంక్షన్ హాల్‌లో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర జేఏసీ కోకన్వీనర్ శ్రీనివాస్, రమేశ్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకుడు దుర్గం నగేష్ హాజరై మాట్లాడారు. నిరంతర పోరాట ఫలితంగా హక్కుల సాధన సాధ్యమవుతుందన్నారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి అచ్యుత రమేశ్‌బాబు మాట్లాడుతూ ఏజెన్సీ దళిత సమస్యలు అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానన్నారు.

జిల్లా కార్యవర్గం..

జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా కాటం రమేశ్, కోకన్వీనర్‌గా కాంబ్లె ప్రజ్ఞశీల్, సంతోష్ మానే, జాడి వెంకటేశ్ నేత, కాంబ్లె భగవాన్, కాంబ్లె నరహరి, రాజవర్ధన్ మాస్కె, రాందాస్ జాదవ్, భీమ్‌దాస్ కాంబ్లే, శాంతపురి రాజేశ్వర్ ఎన్నికయ్యారు.

స్పోర్ట్స్ స్కూల్‌ను అప్‌గ్రేడ్ చేయాలి



మంత్రి శ్రీహరితో రూపేష్‌రెడ్డి

కైలాస్‌నగర్: రాష్ట్రమంత్రి వాకిటి శ్రీహరిని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయంలో కలిసి స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో తగినంత కోచ్‌లు నియమించేలా చూడాలని కోరారు. అలాగే స్పోర్ట్స్ స్కూల్‌ను ఇంటర్మీడియెట్ వరకు అప్‌గ్రేడ్ చేయాలన్నారు. క్రికెట్ ఆడేందుకు వీలుగా స్టేడియాన్ని నియమించాలని మంత్రికి విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించినట్లుగా తెలిపారు.

ఎస్టీయూ కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్‌టౌన్: ఎస్టీయూ ఆదిలాబాద్‌అర్బన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోచరెడ్డి, ఉపాధ్యక్షులుగా గణేష్ కుమార్, డి.శేఖర్, షేక్ శాకీర్, బి.శైలజ, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, కార్యదర్శులుగా శారద, భూపతి, సంతోష్ కుమార్, సుప్రియ, విక్రమ్, శివకృష్ణ, ఆర్థిక కార్యదర్శిగా షేక్ సిరాజ్, ఆర్థిక కమిటీ సభ్యులుగా ఛాయ రాథోడ్, పురుషోత్తం, రాజు, ఫుర్ఖాన్ ఎన్నికయ్యారు.

అదనపు కలెక్టర్‌కు సన్మానం

కైలాస్‌నగర్: జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్.రాజేశ్వర్‌ను రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జెడ్పీ కార్యాలయంలో కలిసి శాలువతో సత్కరించారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఏ.రాజేశ్వర్, వర్ష, అజీజ్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

పంచాయతీ సెక్రెటరీపై చర్యలు తీసుకోవాలి

కైలాస్‌నగర్: మహిళలు ఎంతో ఆరాధించే బతుకమ్మ గద్దెలను ఉద్దేశపూర్వకంగా కారుతో ధ్వంసం చేసిన ఆదిలాబాద్ రూరల్ మండలం జందాపూర్ పంచాయతీ సెక్రెటరీ సల్మా సుల్తానాపై చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ శ్యామలాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. కారు వెళ్లలేని మార్గంలో తీసుకువచ్చి ఎక్కించారన్నారు. దీనిపై ప్రశ్నించగా రోడ్డు మీద ఇదేం చెత్తా కార్మికులను పంపించి తొలగించి వేయిస్తానంటూ దురుసుగా వ్యవహరించారన్నారు. మాజీ సర్పంచ్ ఫోన్‌లో అడిగితే నేను మహిళనే గ్రామస్తుల మీద కేసు పెడుతానంటూ బెదిరింపులకు దిగినట్లుగా వివరించారు. సదరు అధికారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.

వెల్ఫేర్ బోర్డు ద్వారా పథకాలు అందించాలి

ఆదిలాబాద్‌రూరల్: జీవో నంబర్ 12ను సవరించి ఇన్సూరెన్స్ కంపెనీలకు కాకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న డిమాండ్ చేశారు. ఆదిలాబాద్‌లోని జిల్లా కార్మిక శాఖ కార్యాలయం ఎదుట తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేపట్టారు. అనంతరం కార్మిక శాఖ అధికారికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్, ఉపాధ్యక్షులు కిష్టయ్య, మహేందర్, భీమ్ కుమార్, నాయకులు సోనేరావు, ప్రభాకర్, గంగన్న, ఇంద్రజ్, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు


ఆదివాసీ మహిళ ప్రసవం



మగబిడ్డతో ఈఎంటీ అనిల్

బేల: మండలంలోని భవానీగూడ(సి) గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళ 108లో మంగళవారం ప్రసవించి మగబిడ్డకు జన్మనిచ్చింది. దడంజే బోరిబాయికి పురిటి నొప్పులు రావడంతో సమాచారం అందుకున్న 108 సిబ్బంది మధ్యాహ్నం అక్కడికి వెళ్లారు. ఆమెను తీసుకుని బేల పీహెచ్‌సీకి తీసుకువస్తుండగా పురిటినొప్పులు అధికమయ్యాయి. పోనాల రెవెన్యూ శివారులో 108 వాహనంలో సిబ్బంది పురుడు పోయగా మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈఎంటీ అనిల్, పైలెట్ రిషికుమార్.. తల్లీబిడ్డలను బేల పీహెచ్‌సీలో చేర్పించారు.

ఇన్సెంటివ్, యూనిఫాం అందించాలి



డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కైలాస్‌నగర్: సివిల్ సప్లయ్ హమాలీలకు పెంచిన ఇన్సెంటివ్‌తో పాటు పండుగ సందర్భంగా రెండు జతల యూనిఫాం అందించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో సివిల్ సప్లయ్ సంస్థ జిల్లా మేనేజర్ సుధారాణిని మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందులో నాయకులు ఎస్.విలాస్, దేవేందర్, జి.రాజు తదితరులున్నారు.

పురాతన కాలం నుంచి ఆయుర్వేద వైద్యం

ఆదిలాబాద్‌టౌన్: పురాతన కాలం నుంచి ఆయుర్వేద వైద్యం కొనసాగుతుందని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ అన్నారు. ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రిమ్స్ ఆవరణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌తో కలిసి పాల్గొన్నారు. వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వెదురుసాగుకు ప్రోత్సాహకం

గుడిహత్నూర్: వెదురు సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని ఉద్యానవన అధికారి క్రాంతి ఓ ప్రకటనలో తెలిపారు. దీని సాగుకు ఆసక్తి ఉన్న రైతుల కోసం ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫ్రూట్స్, ములుగు నుంచి నాణ్యమైన వెదురు మొక్కలు ఉచితంగా అందిస్తోందన్నారు. వివరాలకు 7989161259, 8179147145 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

భీంపూర్: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్సై భూపెల్లి విక్రమ్ అన్నారు. భీంపూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఆయన్ను బీజేపీ మండల నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అశోక్, నారాయణ, భోజన్న, గంగన్న, సాంబాజీ, హనుమండ్లు, రమేశ్, అశోక్, అనిల్ ఉన్నారు.

షెడ్డు ప్రారంభం

నేరడిగొండ: బుద్ధికొండలో నూతన హనుమాన్ మందిరం వద్ద కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ షెడ్ నిర్మాణాన్ని మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన్ను గ్రామస్తులు సన్మానించారు. తర్వాత గ్రామంలోని దుర్గాదేవికి పూజలు నిర్వహించారు.

నేడు సామూహిక హన్మాన్ చాలీసా

ఇచ్చోడ: మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ కాలనీలో బుధవారం సాయంత్రం 6.30 గంటలకు సామూహిక హన్మాన్ చాలీసా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. భక్తులు పాలొనాలని కోరారు.

నేడు యూరియా పంపిణీ

బేల: మండలంలోని నాలుగు కేంద్రాల్లో బుధవారం 62 మెట్రిక్ టన్నులు(1300 బ్యాగులు) యూరియా పంపిణీ ఉంటుందని ఏవో ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బేల, డోప్టాల సహకార సంఘాల కార్యాలయాల్లో 15 మెట్రిక్ టన్నుల చొప్పున, బేలలోని మన గ్రోమోర్ కేంద్రంలో 22 మెట్రిక్ టన్నులు, పోనాల గ్రామంలోని శివ్ బేల ఎఫ్‌పీసీ కేంద్రంలో 10 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ ఉంటుందని తెలిపారు.

రోడ్డుకు మరమ్మతు

బోథ్: సొనాలలోని ప్రధాన వీధి రహదారి అధ్వానంగా ఉండడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. గ్రామస్తులు ముందుకొచ్చి రహదారికి మరమ్మతు చేపట్టారు. ట్రాక్టర్, జేసీబీ యజమానులు స్వచ్ఛందంగా వాహనాలు అందజేయగా, యువత, పెద్దలు కలసి పనుల్లో భాగస్వాములయ్యారు.

గుంతలు పూడ్చివేత

బోథ్: సొనాల మండలం సాకెర వద్ద సోమవారం జరిగిన బస్సుప్రమాదం జరిగిన నేపథ్యంలో బోథ్ సీఐ వెంకటేశ్వరరావు, సాకెర గ్రామస్తులు రాంరెడ్డి సహకారంతో గుంతలు పడిన ప్రదేశంలో గుంతలు పూడ్చివేయించారు. ప్రజల సహకారంతో స్వయంగా ముందుకొచ్చి రోడ్డుకు మరమ్మతు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

పేకాటస్థావరంపై దాడి

భీంపూర్: నీపాని గ్రామంలో పేకాటస్థావరంపై దాడి చేసినట్లు ఎస్సై భూపెల్లి విక్రమ్ తెలిపారు. పేకాడుతున్న వారిలో ఇద్దరిని పట్టుకోగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారన్నారు. వారి నుంచి రూ. 2150 నగదు, సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

సన్మానం

బోథ్: పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల ఎంబీబీఎస్ సీటు సాధించిన మేరుగు మంజుల–నరసింహదాస్ దంపతుల కుమార్తె ఆకాంక్షను, ఇటీవల హెచ్ఎంగా అనురాధ పదోన్నతి పొందారు. మార్కండేయ ఆలయంలో మంగళవారం వారిని సన్మానించారు.

దుర్గామాతకు పూజలు

బోథ్: మండల కేంద్రంలోని దుర్గామాతకు మంగళవారం పూజలు నిర్వహించారు. రెండోరోజు గాయత్రి దేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చింది. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. మహిళలు కుంకుమార్చన నిర్వహించారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలో చక్కెర ఫ్యాక్టరీ కాలనీలో మంగళవారం రెండోరోజు అమ్మవారు శ్రీ గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

కుల సంఘాల భవన పనులు పూర్తిచేస్తాం



పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్‌రూరల్: బీసీ సంఘంలోని 33 కులాలన్నీ ఒకే వేదికగా ఉండి కార్యకలాపాలు నిర్వహించేందుకు బీసీ కుల సముదాయ భవన నిర్మాణ పనులను మూడు నెలల్లో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్‌లో బీసీ కుల సంఘాల భవన నిర్మాణ సముదాయాన్ని నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. బీసీ సంఘం నాయకులు చిక్కాల దత్తు, నర్సాగౌడ్, అశోక్, నర్సింలు, బీజేపీ నాయకులు ఆకుల ప్రవీణ్, ధోని జ్యోతి, నగేశ్, రాకేశ్, రాజన్న, గంగాధర్ తదితరులు ఉన్నారు.